The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

102724

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౬-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD (Dn) THURSDAY 21-12-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు

సంపుటము ౭ } శా॥ శ ౧౮౫౫ శ్రీముఖనామసం॥ పుష్య శు॥ ౫ గురువారము ౧౯౩౩ { సంచిక ౬౩

మాంసమే తినవలెను.

—(చిత్రగుప్తుడు)—

యముడొకడు బయలుదేరినాడు, యమలోకవార్తలు చెప్పవచ్చినాడు. చిత్రగుప్తునికి మాత్రమాసంగతులేమియు తెలియవు. ఇహలోకపువార్తలే చిత్రగుప్తునికి తెలియును. కావున యమలోకవార్తలు విశ్వాసనీయములా? కాదా. మన చర్చనకు ప్రస్తుతము యముడు నావ్యాసమునకు జవాబిచ్చినాడు. కాని జవాబిచ్చువద్ధతి యిదికాదు. నేనేయంశముల నుదాటించినాడనో దానికి మొదట జవాబిచ్చిన తర్వాత విశేషాంశములను చర్చింపవలెను. అటుగాక నేను చూపిన కారణములను విడిచి క్రొత్తవి నేవనాతినాడు. దేవుడు ఎక్కడను ఆకలి శాకాహారమునుసృష్టింపలేదు. శ్రీరామచంద్రుడు పాండవులు మాంసమేల తినుచుండిరి. ధర్మవ్యాధుని హింసాహింసా స్వరూపచర్య మాటయేమి? మాంసము శాస్త్రసమ్మతమంటిని. పిశాచితనము పోగొట్టి ధైర్యమునిచ్చు నంటిని. దాని విషయమై ఆయుర్వేద వైద్యాచార్యుల యభిప్రాయమేమి? యీప్రశ్నలకు జవాబులేదు. అవసరముకల్గిన ఆయుర్వేదశాస్త్రముల యభిప్రాయమేమి? యీప్రశ్నలకు జవాబులేదు. అవసరముకల్గిన ఆయుర్వేదశాస్త్రముల యభిప్రాయమెట్టిది? శాస్త్రకారుల పౌరాణికుల యభిప్రాయమెట్టిది? నేను ముందుముందు వివరింతును.

ఇకమన యమధర్మరాజులవారి వాదములోని యంశము లెంతవరకు యుక్తియుక్తములో విచారింతము. యముడు తన జవాబులో ౭ అంశములను చర్చించినారు. వాని నొక్కటొక్కటిగా విమర్శింతము.

౧. భూతదయ మానవుల కవసరమని సెలవిచ్చినారు. సర్వప్రాణులయందును దయజూపుట భూతదయ. నిజముగా భూతదయ చూపువాడు జీవించుట కష్టము. జంతువుల చంపకుండినంతనే భూతదయ చూపినవారము కాము. మనము గోవులపాలు త్రాగుదుము. దూడల కన్యాయము చేయుదుము. దూడయొక్క హక్కును లాగుకొనుటకు మనకెవ్వరు హక్కిచ్చిరి. ఆరోగ్యముగానుండు జంతువుల చంపిననే మనకు మంచి చెప్పులు తయారగును. మనమెందుకు చెప్పులు తొడుగవలెను. జంతువుల చంపుటకేల నిమిత్తమాత్రులము కావలెను. పట్టుబట్టలు యమునివంటివారికి, బ్రాహ్మణులకును మడికి పనికివచ్చును. ఒక పట్టువంచను సిద్ధము చేయవలెనని కనీసము ౨౦౦ పట్టుపురుగులను చంపవలెను. అదేనా భూతదయా? ఉన్నిబట్టలు గొంగళ్లు మన మపేక్షింతుము. గొర్రెల బొచ్చును కత్తిరించుకొని మనము కంబళ్లు నేయుదుము. గొర్రెల శరీర రక్షణార్థము దేవుడు సృజింపగా వానిని కష్టపెట్టుట దయయా? యుద్ధములలో భూతదయగలదా? అటులేని రామాయణ భారత యుద్ధముల నేమనవలయును. సత్యకాముని కథ భారతమునందు కలదు. అదిచదివిన భూతదయ స్వరూపము తెలియును. సత్యకాముడు సత్యమే చెప్పుమనని అడవిలో ముక్కు మూసికొని కూర్చునెను. దొంగలు అతని ముందటనే పారిపోయి పొదలో దాగిరి. రాజభటులు విచారింపగా సత్యమే చెప్పుట మంచిదని వారిజాడ చెప్పెను. ఆ దొంగల నురితీసిరి. సత్యకాముడు నరకమును బొందెను. తన సత్యము భూతదయకు విరుద్ధమయ్యెను. ఈకథవలన నిజమైన భూతదయ యెట్టిదో విశదమగును. "సత్యంబ్రూయాత్ ప్రియంబ్రూయాత్ నబ్రూయాత్ సత్యమప్రియం" అన్నారు పెద్దలు.

భూతములలో శాకములు ధాన్యములు చేరినవో లేదో తెలుపలేదు. యముడు దానికేమియు జవాబీయలేదు. అహింసను బౌద్ధులకన్న హెచ్చుగా బోధించినవారు లేరని యముడుకూడ నొప్పుకొనవచ్చును. అట్టిబౌద్ధులే మాంసము తినిరనిన నిక వాదమెక్కడిది. మాంసమునకొరకు తినుటకై చంపబడిన జంతువుల మాంసమును పవిత్ర (ప్రవృత్తి) అనగా సిద్ధమైన మాంసమును [ఏనుగు సింహము మొదలగు కొన్ని జంతువులను వదలి] బుద్ధుడును తిని పవిత్ర మాంసమును తినవచ్చునని మాంస భక్షకులగు బౌద్ధ భిక్షుకులకు కొండలు కాజ్ఞయిచ్చెను" [తిలక్ గీతా రహస్యము. ఆంధ్రానువాదము పుట ౬౨-౬౩] ఈ భూతదయ చర్చకు ప్రకృత మింతే సమాధానము చాలును.

(౨) మానవుడు స్వాభావికముగా మాంసాహారికాడు. అట్లున్న వానికి పెద్దపులివలె గోళ్లు, కాకులవలె ముక్కులు నుండవా? యని యముని ప్రశ్న. పులిగోళ్లుండునవే, కాకిముక్కులుండునవే మాంసభుక్కులుగావు. పాము కప్పలతినును. కొండసిలువలు గొర్రెల, ఆవుల తినును. వానికి పులిగోళ్లు లేవు కాకి ముక్కులు లేవు. ముక్కులను గోళ్లను మాంసముకొరకే దేవుడు నిర్మించినాడని చెప్పజాలము. కాకివంటి జాతులకు మనవలె చేతులులేవు. మన ముక్కులవంటివాటినే కాకులకు పెట్టియుంచిన నవెట్లు తినును. ఎట్లు పొడుచుకొనును. కావున వానికి ముక్కునోరు రెండును నొకేవస్తువే. ముక్కనుటకన్న నోరనుటయే సమంజసము. అదేరీతి గోళ్లుగల జంతువులకు దేవుడిచ్చిన యాయుధములివి. మనుష్యుడు తన ప్రేక్షతో వివిధాయుధముల నుపయోగించును. జంతువులట్లుపయోగింపజాలవు. అయినను మాంసము తినుటకు మానవులకుండు గోళ్లు దంతములు మానవుని మాంసాహార పద్ధతికి చాలినట్టివే! మాంసభక్షణము వంకాయతినుటకన్న కష్టమైనదికాదుకదా.

(౩) యముడు మాంసాహారుల నోట పురుషాంగమును బెట్టి నెత్తిగొట్టునట! పాపము యమునికెంత శ్రమకలిగినది. వాని నోట బెట్టుటకు ఇంకేమి యంగము కూడ దొరకకపోయెనే! ఈ యంగములన్నను నెవ్వరివి ఛేదించుకొని తెచ్చునో? అట్లుచేసిన అది హింసకాదా?

(౪) మాండవ్యునికథ. ఇది ప్రస్తుతము మాంసాహారమునకు సంబంధించినదికాదు. తెలియక చేసిన హింసకు పాతకము లేదని యిది నిరూపించుచున్నది. మాండవ్యుడు మాంసము తిన్నందుకు శిక్షింపబడెననిన కొంత సమంజసముగా నుండెడిది.

(౫) వ్యభిచారులు, త్రాగుబోతులు, దుష్టులు లోకములో హెచ్చు. వారి సఖ్యమునకై అందరును వారివలెనే కావలసినదేనాయని ప్రశ్న. ప్రపంచములో వ్యభిచారులు హెచ్చు అని యెట్లు చెప్పుట. త్రాగుట యనగానేమి? అదెప్పుడు చెడ్డది? మద్యాసక్తులను నిరూపించుటెట్లు? ఇవన్నియు నిజమని యొప్పుకొందుముగాక? మాంసము చెడ్డదని మాకు నిరూపించినగదా పైదాని సామ్యమును బోల్చిచూప నవసరముండును. మాంసము తిననివారు చెడ్డవారు అని నామతమైనప్పుడు వారితో సఖ్యముచేయుట వ్యభిచారముతో, త్రాగుబోతులతో సహవాసము చేసినట్లని నేననినదాని కేమిజవాబు.

వ్యభిచార నిజస్వరూప నిర్ణయము యమునికి తెలియదేమో. తనభార్యతో తానే వ్యభిచరించవచ్చునని శాస్త్రము అది నేనుచర్చ ఆటులే త్రాగుట—యనగా మద్యపానము చేయుట—దీనికిని శాస్త్రకారులు సోమపానమునకు తప్పులేదు. మద్యము పలుతెలుగులు శాస్త్రీయమైన మహర్షి మతమున మద్యము చెల్లును. ౯ త్రమధుమైతే యాపవాక వివిధములైన ఘటకాలకు కట్టు కొనుటకు కాపాడి ... [illegible] ౧౮-౮౯ [illegible]

[illegible] మద్యపానము ... [illegible] ... వ్యభిచారమునకు [illegible] ... జరుగుటకు [illegible] మాంస ... సఖ్యమును [illegible] నిరూపించుటకు యీ నామతము ఆధారరహితము.

(౬) మాంసము బ్రహ్మచర్యము భంగము చేయునట. అనగా, బ్రహ్మచర్యాశ్రమములో [illegible] గాంధి మహాత్ములవారు మాంసము తినరు. [illegible] ... మాంసము తినుట శాస్త్రముచే నిషేధింపబడిన బ్రాహ్మణ [illegible] ... అనుభవముకంటె ఆరోగ్యము ... వాదము ... జవాబు ... మాంసము [illegible] ... వంకాయ, ఉల్లిపాయలు తినుటయు వదలవలెను ... వైదిక బ్రాహ్మణులు ... తక్కిన వస్తువులను తినుట ... జవాబు ... ప్రధాన వస్తువులు బ్రహ్మచర్యమును భంగము చేసిన ... మాంసభక్షకులు తినుచున్నారే ఇన్ని తామసిక వస్తువులను తినవచ్చును మాంసముమాత్రము పైజాబితాలో చేర్చకొనిన చెడుగా?

(౭) మాంసము తినినవారే విశిష్టులైరి, గాంధిగారేల కాలేదు అనినారు ఉత్తరుడు, ద్రోణుడు మొదలైనవారు మాంసము తినకలేదనరి. హనుమ, సుగ్రీవాదులు మాంసము తినక తోకలేల పెంచిరి. పంచము లేల [illegible] పాలైరి? మాంసము తినువారు తిననివారికన్న విశేషమేమి చెసిరి యనుటపరికాదు. హిందువుల పతనమునకనేకకారణములు, అందు ముఖ్యమైనది మాంసము తినువారు నాయకత్వము వహించి తినవారితో ద్వేషించి వారిలో పరస్పరభేదములు కల్పించుటచే నేకేకముగ కలహింపబడినది పంచములు నిన్న మొన్న టివరకు మనదేశములో ప్రతిపాదిగాని యొక్క ఐక్యముగా చేర్పడియుండిరి ఈపంచములే హిందూరాజులకు ప్రధానసేన. వీరేలేకుండిన ద్విజులు సేనలలో చేరు జంకెము లుండియుండవు. మహమ్మదీయులు (కోతులు, ఆవిని మనుష్యులు మొదలు) నిరూపింపవలెను. ఒకవేళ మనుష్యులే యనుకొనిన (మానవుల మాంసభక్షణ చర్చ మనము చేయుచున్నాము కాన) వాని కులదేవులకు శిరాములు ఆ శిరామణి గురువులను వసిష్టుల తినినప్పుడు వారు అట్టి దివ్యప్రసాదమును తినలేదనిన నెట్లు నమ్మవలెను ఉత్తరుడు మాంసము తినియు పిరికివాడనిన గాంధీ మాంసము తినకయే ధైర్యవంతుడనిన నిట్టియంశములన్నియు విపరీతములుగా పరిగణింపవలెను. అసలు మాత్రముకన్న అపవాదమాత్రములే కొన్ని సమయములలో హెచ్చు అట్లని అప్పలుమాత్రమును కొట్టివేసిన హానిని సహించునా? ప్రతాపరెడ్డిగారు మాంసముతినరట! ఎందుకు వదలినారో ఆ కారణములను వారిని విచారించిన నిజము బయటపడదా? హిట్లరుజర్మను నియంత మాంసము తినడట! పాపము! ఎందుకువదిలెనో, యెప్పుడువదిలెనో వదలినది అసలు నిజమేనా! యముడు నిరూపించుగాక.

(౮) తుది వాదాంశమేమన చిత్రగుప్తా ఖబర్దార్' ఇకముందిట్టి వ్రాతలు వ్రాయకుమని బెదరించుట. ఇది అహ్మాబూచితను కాల విశేషకసంబేది.

జాబులు

హిందూ యువజన సంఘము నాట్యకళోపాసన

[సికింద్రాబాదు] దక్కను

ఈ నెల ౯ వ తేది శనివారము రాత్రి తిరుమలగిరి బజారులో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయములో వేయబడిన పెండాలులో హిందూ యువజన సంఘమువారిచే ప్రదర్శింపబడిన మధుసేవ యను నాటకమును చూచు భాగ్యము నామిత్రులగు మంచికంటి వీరయ్యగుప్త అల్లాడి వీరయ్యగుప్త వగైరాల ప్రేరణచే కలిగెను. ప్రథమమున మిత్రుల ఆహ్వానమును మన్నింపజాలక ప్రదర్శనశాలకేగి కొన్ని నిమిషములు మాత్రముల తృప్తిపడవచ్చునని యుండిన నటనే లరిగిరి వలెనని తలచితినిగాని ప్రదర్శనశాల కేగినంత మాత్రమున నటకుల యథోచిత నాట్యకళా సందర్శనముల గనుగొని కాలము ప్రథమమున తలచిన ఏర్పాటును మరచినవాడనైతిని. యీ మధుసేవా నాటకమునకు నాయికా నాయకుల ప్రదర్శనము యీ నాటకమునకు నాయికా నాయకుల ప్రదర్శనము యీ నాటకమునకేగాక నాట్యకళకే వన్నె తెచ్చినదని చెప్పుట అతిశయోక్తి కానేరదు. రఘునాథరావు పాత్రధారియగు శ్రీయుత కంచి మోహన గోవిందరాజుగారు సర్వవిధముల నొప్పియుండిరి. కస్తూరి పాత్రధారియగు జీవి స్వామిగారు యీ నాటకమునకు శిరోమణిగా నెన్నదగియుండిరి. వేశ్యల ద్రవ్యాపేక్షయు మాయకృత్యములును అప్పటి ప్పుడు కనవచ్చు ఆహోతుకములగు ఆనంద విషాదములును ప్రత్యక్షానుభవముగ నుండునటుల ప్రదర్శించి ప్రేక్షకుల స్తోత్రములకు పాత్రులైరి. విశ్వేశ్వరరావు పాత్రధారియగు పెంటయ్యగారు నిజముగా విశ్వాసమునకు తగియుండెను. వీరు రఘునాథరావు యెడల చూపు ప్రేమ మాటిమాటికి శర్మ చేయుచున్న కుతంత్రముల నెరిగి తనప్రభువు యీశర్మ మాయలో పడిపోయినందుకు పరితపించుట నిజముగు ప్రేమ కని పెట్టదగియున్నది. ప్రభు సన్నిధినే శర్మగారును కస్తూరియును ఒకటొకరి ప్రేమించుకొనుట ప్రభువుయొక్క బుద్ధిమాంద్యమును కృతఘ్నమిత్రుల స్వభావమును వెల్లడించుచున్నది. శ్రోతలగుబోతు రంగని పాత్ర ధరించిన శ్రీమాన్ కే శ్రీనివాసాచార్యులవారు నిజముగా శ్రోతలగుబోతు ననుసరించిరనుటకు సందియములేదు. రఘునాథరావు పాత్రధారి మిత్రువంచనచే సర్వస్వమును కోల్పోయిన పిదప యుని పశ్చాత్తాపపడుట మిగుల నొప్పియుండెను. ప్రమీల పాత్రధారియగు విర్ సూర్యనారాయణగారు భర్త మన్నించినపుడు భర్తయొక్క ఆపత్కాల మగ్గడింపక పతిభక్తినే నెరపుచు పతివ్రతా లక్షణములకు పట్టమైన లక్షణములకు నొప్పియుండెను. ఈవిధముగనే సంఘమువారు బీదజనులయందు అత్యుత్తమైన ప్రేమను మనస్సునందు నుద్దేశముతో ఈ మధుసేవా నాటకరూపమున జేయు నీ కార్యము పవిత్రమైనదనుచు పరమేశ్వరుడు సంతసించి సెకరటరీగారైన వి. ద్వారకానాథరావు సంఘమువారికిని ఆయురారోగ్యైశ్వర్యముల నొసగ ప్రార్థించుచున్నాను.

తిరుమలగిరి బజారు — వేదాంతం శంభుశాస్త్రి

కలికాలంలో చలికాల ధర్మము

అసలే యిది కలికాలం దానిలో చలికాలం, ఆదేమో కాని ఐశ్వర్యవంతుల యొద్ద తావు దొరకదు కావలయును చలిదేవత బీదవారినే వరించును. అసలే బీదస్థితి దానిమీద గోరుచుట్టుపై రోకటిపోటు అనునట్లు తొందరపెట్టెడి చలి వారికే వదలకుండయున్నది. ఇటువంటి సమయములో యీ పురిమున శ్రీపాండురంగ విఠలేశ్వర భక్త భజన సమాజమువారు గత ఆదివారమున సుమారు ౧౫౦ మంది బీద ప్రజలకు జాతిభేదమెంచక సంతృప్తిగా భోజనము యిడి యిండుమించు వందల కంటె ప్రదుసులకు వారికి కంబళ్ళు పంచియుండిరి. ఈసందర్భమున మహారాజశ్రీ కోట సుదర్శనాచార్యులు యుక్త గాత్రముగల శ్రీ వీరస్వామి నాయుడుగారు మొదలగు యుదారభావుల యొద్దనుండి వారివారికి తోచిన సహాయములు స్వీకరించి కడుప్రయాసమున యీ కార్యము జయప్రదముగ నొనరించిరి. మరియు మెంబర్లు కష్టమునకోర్చి భజనసమాజమువారు ఈ గావించి యీ కార్యము నుద్ధరించిరి. వీరు యీవిధముగా ప్రతిసంవత్సరము అన్నవస్త్ర ధర్మములకు పాల్పడిన బీదలకు కొంత శీతకాలబాధ నివారణమగునని నా దృఢవిశ్వాసము.

సికింద్రాబాదు ౧౯–౧–౩౪ | జీ వి స్వామి

మాటపాకట్టు

శ్రీగురు వేనము

హైదరాబాదు దక్కను

౨౦ ౧-౨-౧౯౩౩ —

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన నారద మహాగురువర్య పాద సన్నిధికి అనేకవిధముల సాష్టాంగ ప్రణామము లాచరించి శిష్యుడు జేయు నుమనవి —

దాసుగారి తమాషాగ దరగోళము దాటిపోయి నప్పటినుండి గురువర్యుల మప్రతికరముగు సేవకై ఎంతవెదకినను ఏదియు చిక్క దిగాని ఉప్పరపల్లి శాసనము విమర్శనకొంత అవకాశము నిచ్చునని అశించితిని గాని అనుకున్నంత దూరము రాలేదు.

ఈ విధముగా ఇంతకాలము ఏమియు చిక్కకుండిన నేను మొన్న మాంసాహార విషయమై చిలిగపుడు ఒక అభిప్రాయము ప్రకటించుటయు చాలిపె యముడు ఖండనకు దిగుటయు గమనించి అత్యాశాపూరితుడనై మీకీలేఖ వ్రాయుచున్నాను. ఇది మీ చాకచక్యమునకు మంచి సమయము అని నేననుకొనుచున్నాను. చిలిగపుని అభిప్రాయమును యముని ఖండనమును గల రెండు పత్రికలను మాకు విమానటపాలో పంపుచున్నాను ముట్టినట్లు తెలుపగలరు.

మాంసాహార విషయమై జరుగుచున్న ఈ వివాదము ఇచట కొందరిలో ఒకవిధమైన ఉబయరూపమైన సంచలనమును కల్గించినది. మాంసమునివని కొందరు కొద్దిగా భయపడుచున్నారు. గొప్పగొప్పవాలే చిలిగపుడు యముడిబోటివారలు రెండుపక్షములుగా నున్నపుడు మేము లనవలెనా విసర్జింపియుండవలెనా ఏమియు తోచుటలేదు అని వారను చున్నారు. ఏమైనగా పాముచావను చావదు కట్టె విరగను విరగదు అనుస్థితి వచ్చి యొడల మనస్సు అందోళనకదా వాకుమాత్రం కొంచెము భయముగ లదు. ఒకవేళ అట్టి కోళను రాకుండుగాక రెండుపక్షములవారును వ దపదము నాటి కార్యరంగమున ప్రవేశించుటకై పందెము వేసికొన్న ... కీర్తివారికి కట్టుకోవచ్చును. ఏదో విశ్వాసులకు ... లేక పవిత్రమైంటులో ఉండి నాకు ఏవగింపు కలిగించు ఏ మాట వేరు. సాధారణముగా కసాయి మకాములలో మాంసమున్నప్పుడు ఎంతవల్లనో అసహ్యముగా నుండునే అట్టిదానిని కొనుటకు బలాత్కారమైనచో ఎట్లు? గురువర్యా! ఈ విషయమున మీయు మీపనికొంచెము తేలికగా ... కార్యమువిషయమున ఎంగెనులను లేవదీయకుందురుగాక.

ఇట్లు తిలియు

ఆంధ్ర గ్రంథమండలి

మారీసుపేట తెనాలి

స్థాపితము 1928

రాబోవుచున్నది పీఠికాలమువివరణసహా త శ్రీమదాంధ్ర మహాభారతము శాంతిపర్వము క్రౌనుసైజు పూర్తి క్యాలికో మూడు భాగములు

	భాగ॥ 1	3 ఒకేసారి
చందాదారులకు	0 11 0	2 0 0
యితరులకు	1 0 0	2 8 0
లైబ్రరీలకు	2 4 0	2 4 0

పోష్టుఖర్చులు ప్రత్యేకము

వివరములకు —

కె ఎ డి ప్రసాదరావు బి ఎ

ప్రొప్రయిటరు

హెచ్ ఇ హెచ్ నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

—(౦)—

౧౯౩౪ వ సంవత్సరపు జనవరి నెలవులకు తక్కువచార్జి రిటర్ను టిక్కెట్లు

౧౯౩౪ జనవరి ౧౧ వ తేదీ గురువారము మొదలుకొని ౧౯౩౪ జనవరి ౨౦ వ తేదీ శనివారము వరకు (రెండురోజులు కలిపి) ఈ రైలు మార్గముమీద ప్రయాణమునకు మొదటి రెండవ మూడవ తరగతుల తక్కువ చార్జిరిటర్ను [పోను రాను ఉపయోగించునట్టి] టిక్కెట్లు క్రిందయిచ్చియున్న తగ్గుచార్జీలకు యీయబడును

మొదటి, రెండవ తరగతులు —ఒక ప్రయాణమునకు (పోవుటకుగాని వచ్చుటకుగాని) అగుచార్జియు దానితోకూడ అందులో మూడవవంతున్ను.

అన్ని బండ్లలో మూడవతరగతి —ఒక ప్రయాణమునకగు చార్జియు దానితోకూడా అందు మూడు పాతికల భాగమున్ను

మొదటి తరగతి	రు ౧౬ — ౧౦ — ౦
రెండవ తరగతి	౯ — ౭ — ౦
మూడవ తరగతి	3 — 3 — ౦

మూడేండ్లకంటె పైనను ౧౨ ఏండ్లకంటె లోపలను నుండుబాలురకు తగ్గిరపు చార్జిలలో సగముచార్జి చేయబడును.

౧౯౩౪ జనవరి ౨౯వ తేది అర్ధరాత్రిలోగా తిరిగి బయలుదేరినచోటికి వచ్చుటకై ప్రయాణమును పూర్తిచేయు పక్షముననే ఈటిక్కెట్లు ఈయబడును

ఈ తగ్గింపులకు సంబంధించిన యితర షరతులకు ౧౯౩౩ వ సంవత్సరపు నెం ౧౯ రుగల నిజాంరైల్వే టైంటేబిలు—గైడులో ౭౫ వ పుటలో ౧౧ వ పేరాను చూడవలసినది

[ఆజ్ఞచేత]

తే ౧౯ — ౧౨ — ౧౯౩౩

చీఫ్ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంటు మరియు

చీఫ్ కమర్షియలు మేనేజరు

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సంII పుష్య శుII ౧౨
గురువారము

చండూరు సప్తాహము

చండూరులో మార్గశిర బ ౫ గురువారమునుండి సప్తాహ మహోత్సవ మొకటి చుట్టుప్రక్కల జనమును గ్రామాదులనుండి అత్యధికముగా నాకర్షించుచుండెను. ఈవిషయము భాగవత పురాణ వచనమునచే జనసామాన్యములో ప్రబోధము కలిగించుటకు అమూల్యావకాశ మిచ్చుచుండినందుకు సంతోషింపవలసియున్నది. కాని ఈసప్తాహమునకై చేయబడినదని మాకు తెలిసిన పదువేల రూపాయల ఖర్చు అంతయు సహేతుకముగా చేయున్నదా అను అంశము విచారణీయము

మనలో కొన్ని ప్రాచీనాచారములు ఈకాలమున నష్టకారకములైనవి గలవు పూర్వ మొకప్పుడు భారతవర్షములో జనసంఖ్య తక్కువగాయుండి పాడిపంటలు అతిసమృద్ధిగా నుండినప్పుడు పుట్టినటువంటివి ఆజ్యాహితులు పూర్ణాహుతులు యిత్యాది శ్రుతిచోదిత కర్మలు నేడు అట్టిసంపద కానరాదు దరిద్రులు ఒకపూట అకలికైనను తినుటకులేక అల్లాడుసమయమున ధనవంతులు ప్రాచీనాచారములను పేరుతో తమధనమును అగ్నికి సమర్పించుట యుక్తాయుక్తముగాదు

సప్తాహమునందు జరిగిన విషయము మాత్రము మాకు సంతసము నొనగూర్చుచున్నది అదేదన ప్రతిదినము నాల్గువేల జనులకు జాతిమత విచక్షత లేకుండ అన్నముపెట్టుచుండిరనునది అయినను యిట్టివిషయములందు ముఖ్యముగా గమనింపదగినది ఎంతమంది బీదలకు నిరాధారులై కడుపులో ఒకప్రక్క మాడుచుండువారికి అన్నదానము మహోపకారమైనదను యంశము బీదలవిషయమై ప్రత్యేకశ్రద్ధ వహింపబడినదని విని ఆనందించుచున్నాము కాని ప్రస్తుతార్థిక దుస్థితికాలములో యిట్టి యుత్సాహముజూపిన ప్రజలకు మేము సూచించవలసిన విషయమొకటి గలదు.

నిజముగా విచారించినచో ఇంతద్రవ్యము వ్యయముచేయగల్గినపుడు రాష్ట్రమందు అధమపక్షము ఒకభాగములోనైనను బీదలఉద్ధరణకు స్థిరమై శాశ్వతోపకారులగు ఏర్పాట్లను చేయవచ్చును రాష్ట్రమందు ధనవంతులు ఈ కష్టకాలమున అట్టి శాశ్వతోపయోగార్థమై జాగ్రత్తగా ఖర్చుచేయవలసియున్నది. అట్టిఖర్చు పహూపమునైతే ఎక్కువ లాభకరమో ఆర్థికసహాలిక నొకదానిని రాష్ట్రమందలి విద్యావంతులగు పెద్దలు నిర్మించి ప్రజల సానుభూతి బడయదగ్గిన ఎత్తుతో సాధించవలెను. ప్రజలు సామాన్యమైన తాత్కాలికోత్సాహక ప్రబోధములను వదలి రాష్ట్రమందు పశ్యలును శాశ్వతసుఖము పొందు ఉపాయమునకు ఎక్కువ తోడ్పడవలసిన అవసరము కనబడుచున్నది గలదు.

—

వ్యవసాయ ప్రదర్శనము

పర్భణి సర్కారిఫారంలో

—

౨౧ ఆజర్ ౧౩౪౩ ఫసలీ తారీఖునాడు పర్భణివద్ద సర్కారు [వ్యవసాయ] ఫారములో వ్యవసాయ సంబంధమగు ప్రదర్శనము బహుగొప్పగా జరిగెను. ప్రదర్శనము ప్రారంభించుటకు వచ్చిన ఔరంగాబాదు సూబేదారుసాIIగారికి వ్యవసాయశాఖయొక్క డైరక్టరుగారును తదితరులును స్వాగతమిచ్చిరి. గోదావరీప్రాంతమున వ్యవసాయ శాఖకు డిప్యూటీ డైరక్టరు సాIIగారగు వి. ఆర్. ధార్వార్కరుగారు వ్యవసాయశాఖ చేయుపనులను, ముఖ్యముగా, పర్భణి సర్కారుఫారములో చేయబడు పనులను సంగ్రహముగా వర్ణించి ఫారములో ప్రదర్శింపబడిన విషయముల నన్నిటిని సవిశేషముగా వివరించిరి వారు ముఖ్యముగా చెప్పవలెననగా చేయబడుచున్న దానినంతయు జూచి రైతులు తమకు ఉపయోగకరమైనదానిని అవలంబింపవలెను. పగలు ౩,౦౦౦ కంటె ఎక్కువమంది జనులు చూడవచ్చిరి వారిలో సుమారు సగముమంది పర్భణి, నాందేడు, బీడు, మరియు ఔరంగాబాదు జిల్లాలనుండి వచ్చిన వ్యవసాయకులు సహకార శాఖోద్యోగులును ఆశాఖ రిజిస్ట్రారుగారునుకూడ వచ్చియుండిరి ఇంకొక విశేషమేమన ఔరంగాబాదు సూబాకు సంబంధించిన భూమ్యాదాయ శాఖోద్యోగులు కొందరు ప్రతినిధులుగా పంపబడిరి. ౨,౦౦౦ రైతులకు దర్బభోజనము పెట్టబడెను

ప్రదర్శనములో తోటలు కొల్లు మొదలైనవాటిపాలనము పైరుపెంచుట పైరుపంటల సంబంధక్రిమలు విషయములు ట్రాక్టరు యంత్రము పొట్టుతీయుయంత్రము నీరుతోడు యంత్రము [పంపింగుప్లాంటు] యింకను యితరములైన వివిధములలగు నీరుతోడు సాధనములు చెఱకును క్రొత్త చెఱకును నవీనత పద్ధతి ప్రకారము నాటుట వేరువేరుగ పొట్లు వేసిచేయుటకొక క్రొత్త పద్ధతి—యివి అన్నియు చేరియుండిన సామాన్య వ్యవసాయ విషయములు——యిటు ప్రదర్శనమంతయు అనేక విధములుగా విభాగింపబడెను

తోట్లపనుల శాఖలతోట పనులకు సంబంధించినవివిధ సాధనములను మొలకలను పెంచువిధమును నీరుపారించువిధమును చెట్లను పురుగులు చీడవ్యాధి తగులకుండ ఆపుటయు మరియు కొన్ని వ్యవసాయ పద్ధతులును ప్రదర్శింపబడినవి పూలు, పండ్లు కూరగాయలు వీటి నమూనాలు కొన్ని ప్రదర్శింపబడినవి మరియు ఉపయోగకరములైన విషయములుగల కరపత్రములు పంచిపెట్టబడినవి

కొల్లపెంపకము మొదలగునట్టివాటికి క్రొత్తగా ఏర్పరచబడిన స్థలము అధికముగా జనమును ఆకర్షించెను పాను పాల్యమునకు సంబంధించిన సాధనము లనేకములు విరివిగా ప్రదర్శింపబడెను!

వృక్షసంబంధమగు శాఖలో ప్రతి పరిశోధన చేయువారున వృక్ష విషయములకు సంబంధించిన ఆర్థిక పరిశోధకులు ను, క్రిమి సంబంధ పరిశోధకులును చేయు పనులు తెలుపబడెను సర్కారువారి వివిధఫారములలో పండించిన మంచి రకపువరి, అనుములు, జొన్నలు, గోధుమలు ప్రదర్శింపబడెను. పంటల విభజనవిషయమును చూపుటకు అనేక చార్టులు [పటములు] ప్రదర్శింపబడెను క్రిములను చీడలను నాశనము చేయుమందులు, ఎలుకలను చంపుటకు సాధనములు, నాగజెముడు చంపుపురుగులు, పైర్లకు తోటలను బాధించునట్టి వివిధములైన యితర పురుగులునుగూడ ప్రదర్శింపబడెను ప్రతి విత్తనములు అను పుష్ప ప్రతిమండి తయారుచేసిన నూలు ఇవన్నియు స్థానిక ప్రతియైననేమి వాటినుండి విడదీయబడి క్షేత్రకమైననేమి ఎన్నిరకములుగలవో అన్ని రకములలోను ప్రదర్శింపబడెను ప్రతిని చెఱుపుగట్టించు వివిధ కీటకములు వివిధముగా చెఱుపుచేయువిధమును ప్రదర్శింపబడెను

ఫారంలో అన్నిరకముల చెత్తమండి ఎరువును తయారుచేయువిధములు గింజలను శుభ్రచేయువిధము మొదలైనవి అధికముగా నాకర్షించెను అధికారులు అన్నిశాఖలను వ్యవసాయకుల భోజనపు ఏర్పాట్లను విచారించిరి ఔరంగాబాదు సూబేదారున్ను పర్భణి తాలూక్దారున్ను యింకను చాలామంది స్థానికోద్యోగులును ప్రజలును వ్యవసాయ శాఖవారికి ప్రదర్శన విషయమున చాలా తోడ్పడిరి.

—

సర్కారుఖజానాలలో పాలీకల్దారు మారకము

ఆర్థికశాఖవారి ౧౩౪౩ ఫ నాటి నెం. ౨ ప్రకటన

తారీఖు ౮ ఆబాన్ ౧౩౪౨ ఫ, నాటి నెం ౨ రు గల ఆర్థికశాఖ ప్రకటనవలన ఈవిషయము ప్రజలకు ఇదివరకే తెలుపబడియున్నది ౧౩౪౩ ఫర్వర్దీ ౧౩౪౩ ఫసలీ తారీఖుగల ఆర్థికశాఖవారి నెం ౧౩ రు ప్రకటన వలన ౧౦౦ కల్దారు రూ ౧౧౫ కంటె ఎక్కువ అనుగుణముగా మారకము విధించుచున్నది మరియు అది అంతకంటె ఎక్కువ మొత్తము కావలసినవారు ఒక వారమునకోకాలము ముందుగా తెలుపవలెనని నిర్ణయించుచు మారకపురేటును కల్దారు రూ౧౦౦ లకు హాలీ రూ ౧౧౫ ల వంతున నిర్ణయించినది ఈప్రకటన యిప్పుడు ఔరంగాబాదు, లాటూరు, రాయచూరు, వరంగల్లులలో మ. ఘ. శ. నిజాం ప్రభుత్వమువారి ఖజానాల విషయమున మరల తెలియజేయునంతవరకు రద్దుచేయబడుచున్నది

వ్యాపార సంబంధములైన అవసరము లన్నిటిని తీర్చు ఉద్దేశ్యముతో మ ఘ శ నిజాం ప్రభుత్వమువారు కావలసిన న్ని హాలీరూపాయలను పైశాఖలలో సమృద్ధిగా సాకుంచుటకు ఏర్పాటు చేసియున్నారు కాబట్టి మరల తెలియజేయబడునంతవరకు అక్కడ చెల్లింపబడు కల్దారు నోట్లున్ను, రూకలున్ను ఏ అభ్యంతరములేక క్రిందిరేట్ల ప్రకారము హాలీలకు మార్చబడును —

ఔరంగాబాదు	కల్దారు రూ,	౧౦౦	హాలీ రూ	౧౧౬-౭-౦
లాటూరు	,,	౧౦౦	,,	౧౧౬-౫-౦
రాయచూరు		౧౦౦		౧౧౬-౧౦-౦
వరంగల్లు	,	౧౦౦		౧౧౬-౧౧-౦

—

చెఱకుపంట అభివృద్ధి

—

ప్రభుత్వ వార్తాలయమునుండి యిట్లు తెలుపబడుచున్నది

నిజాంసాగరు ప్రాజక్టు పూర్తియైనందువల్ల బన్సువాడ బోధన్ నిజామాబాదు తాలూకాలలో చెఱకుపంట చాలా వృద్ధిచెందినది అంతేగాక ఈ ప్రాంతములలో మంచిరకము బెల్లముగూడ అధికముగా తయారు జేయబడుచున్నది. ఈబెల్లమును అడిగేవారు ఈరాష్ట్రములో ఎక్కువమంది ఆయినరూ ఈ రాష్ట్రీయ పరిశ్రమకు ప్రోత్సాహము లభించవలెనన్నను అందువల్ల రాష్ట్రము బైటనుండి వచ్చే బెల్లముకంటె ఇక్కడబెల్లము తక్కువధరకు అమ్మటకు సాధ్యమగును

నిజామాబాదు రైలుమార్గముమీద నున్నది బెల్లము చేయబడు బన్సువాడ బోధన్ మరియు యితరమైన గ్రామములతో దీనిని కలుపురోడ్లు మోటరుబస్సులు పోవుటకు అనుకూలమై యుండలేదనున్నది కాబట్టి సరకును ఒకచోటినుండి మరియొకచోటికి కొనిపోవుటకును మంచి సౌకర్యములు గలవు, వ్యాపారస్థులును బెల్లము ఉపయోగించువారునుకూడ ఈ స్థానిక పరిశ్రమకు ప్రోత్సాహ మిత్తురనగాకయని ఆశింపబడుచున్నది!

స్థానిక వార్తలు

మహబూబ్‌నగర్ సమాచారము



(ప్రత్యేక విలేఖరి)

ఈ నెల ౧౦ తేదినాడు స్థానిక శ్రీ సీతారామాలయములో ఒక సంగీతసభ జరిపింపబడినది. శ్రీయుత ఇ. శేషయ్యగారి యధ్యక్షతను, రాములుగారి వెంకట్రామయ్యగారు, బాపట్ల కొండయ్యగారి విద్యార్థులతో కూడ, ఫిడేలు వాయింపు తోడ యువకులను సంగీత వాద్య ప్రవీణులను వారివారి యోగ్యతానుసారము ప్రకటించిరి. శ్రీయుత వీరరాఘవస్వామిగారి యుత్సాహ ప్రోత్సాహములవలన నీలకంఠ శాస్త్రి పురజనులలో కొందరినుండి చందాలు వసూలుచేయబడి, తబ్లా మృదంగములు వాయించుటలో పరిశ్రమచేసి యెన్నికచేసిన యువకులకు కోటయ్యగారికి కనక కంకణమును శ్రీయుత సుందరరాజనాయుడు మెకానికల్ ఇంజనీయరుగారి ద్వారా బహుమతి నివ్వబడెను విద్యాంసులను సత్కరించుటయందు వైశ్య ప్రముఖులు ముందంజవేయుట ప్రశంసనీయము.

రాజవంశీయుని భూతదయ

౧౭ బహమన్ రోజు సాయంత్రం ౬-౪౫ గంటలకు కుంటరోడ్డుపైన ఒక రాజవంశీయునకు కారుపై వచ్చుచుండెను. అట్టి సమయమున అకస్మాత్తుగా నొక మేక కారునకు అడ్డమువచ్చుటచే క్రింద పడిపోయెను. వెంటనే కారునుండి మిక్కిలి సదయహృదయముతో అతి తొందరలో కారునుండి దిగుచు మరణించెనా? మరణించెనా? మేక అని రాజవంశీయులు మేకను తనవద్దకు తెప్పించుకొని చూచెను జీవించియే యున్నది. మేకను కారులో పెట్టుకొని తీసుకుపోయిరి

జీవితాంతం పింఛను

ఇదివరకు మొఅతమది అదాలతు (పోలీసుశాఖ)లో సదరు ముంతజిం గాయుండిన యూసుఫ్ మిర్జా సాహెబ్ (మొహాదిజేము వల్ల ఖూరిషీదు దన్నా)గారు చాలా కాలముక్రిందనే మరణించిరి. ఇతని భార్యఅగు సుల్తాను బేగు (ఖుషీరుసుల్తాన బేగం)గారిపేర నెల ౧౫ కి ౪౪ రూపాయీల ప్రకారం జన్మాంతమువరకు పింఛనిగా యిచ్చుటకు మంజూరీ అయినది.

ఉద్యోగ విషయములు

మౌల్వి అబ్దుల్ ఖాదరుఖాన్ దుయ్యం తాలూకాదారు డివిజన్ మహబూబ్‌నగరుగారు యిప్పుడు మున్సరముగా వీరిని అవ్వలుతాలుకాదారుగారిగా ఉన్నారు వారికయిచ్చిన ౯౫ అబాన్ ఫస్లి ౧౩౪౩ వరకు ౨౩౫ రోజులు అయిపున్నది కావున వీరి యింటెకాలులో పడమలోనుంచుటకు అరవలు వెళ్ళ గడచినతర్వాత యిప్పుడు మున్సరం అవ్వలుతాలుకాదారు మహబూబునగరులో నున్న శ్రీయుత ద్వారకాధర్మకరణ్ బహద్దురు గారు వీరియెడల దుయ్యం తాలుక్దారుగా ఉండగలరు

మౌల్వి అమీర్ అహమదు అలీఖాన్ సాహెబ్ అవ్వలుతాలుకాదారు జిల్లా మహబూబునగరు ఎన్ని రోజులు సెలవుతీసుకొని [illegible] ప్రవేశముచేసినది నిశ్చయమున్నందున వీరికిబాలు మౌల్వీ మహమ్మదు అబ్దుల్లాఖాన్ సాహెబ్ దుయ్యం తాలుక్దారుగారును మౌల్వి తహశ్శీలుదారుగారైన శ్రీయుత శేషరావుగారు రాయచూరు మున్సరం దుయ్యం తాలుక్దారుగా నియమించుటకు అజ్ఞయయినది

[illegible]

[illegible] దివాను గారికి బదులు మౌల్వి అహమదు అన్వరుఖాన్ సాహెబ్ నిజాముద్దీన్ అహమద్‌గారిని మున్సరముగా నియమించుటకు మంజూరీ అయినది.

శ్రీయుత మహబూబ్ అలీ బి. ఏ. ఉస్మానియా [illegible], ఆర్, సి. పి. ఎం. ఆర్. సి. యస్. గారు వీరు క్రొత్తగా [illegible] లండనునుండి డాక్టరీ సర్టిఫికెటును పొందిన [illegible] వచ్చియుండిరి వీరు ఉస్మానియా హాస్పిటాలులో ఫిజిషన్ సర్జన్ (రెండవ) కలరా ఫార్మసిష్టుగా పదవిపై స్థిరపడినారు.

మౌల్వి మిర్జా మహమ్మదుఅలీ సాహెబ్ (మదదగారు నాయబు నిజామతు జంగ్లాతు హుక్కె షర్ఫీ) గారు ఆరునెలలు సెలవుతీసుకొనినందున వీరికిబదులు యీక్రిందివిధముగా ఏర్పాటు చేసినారు.—మౌల్వి మిర్జాసజ్ఞా అలీ బేగు సాహెబ్ (నాయబు మదదగారు డివిజన్ జంగ్లాతు ఖమ్మం) గారిని సదరునాయబు నిజామతుగారికి బదులుగా మంజూరీ అయినది, మరియు నాజం సాహెబ్ జంగ్లాతుగారి ఇష్టప్రకారం సజ్ఞా అలీ బేగుగారు తిరుపదవిపైననే వుండి దియానతుహుసేను సాహెబ్ (నాయబు మదదగారు జంగ్లాతు వరంగల్లు) గారు నాయబు నిజామతు హుక్కెపై పని చేయుచుండగలరు. శ్రీయుత వాసుదేవరావు

బాళుకే మదదగారు డివిజన్ జంగ్లాతు నాందేడుగారు ౧౯౩౦ ఫ్రి ఫస్లీ ౧౩౪౩ నుండి ఒక మాసమువరకు సెలవు తీసుకొనుచున్నందున వీరికిబదులు మౌల్వి మహముద్దీన్ ఖాన్ సాహెబ్ వేనరుగారిని నియమించుటకు మంజూరీ అయినది మౌల్వి అహమదు మొయ్యుద్దీన్ సాహెబ్ అన్సారి (జాయింటు నాజం జరీపర్భని) గారు అదే దినములు సెలవు తీసుకొనుచున్నందున యీప్రకారం ఏర్పాటు జరిగినది—జాయింటు నాజం (పర్భని) పదవిపై మౌల్వి జైనాబుద్దీన్ సాహెబ్ (తాలూకా పర్భని మున్సిఫ్) మున్సఫీ పర్భని పదవిపై మౌల్వి మీర్ బహరొద్దీన్ అలీఖాన్ సాహెబ్ ప్రొబెషనర్ గారిని నియమించినారు

రంజానులో ఆఫీసుల వేళ్ల మార్పు

ఈ సం॥ రం రంజాన్ మాసము చలికాలములోనే ప్రవేశించినది. కావున గడచిన సం॥ రం వలెనే కఛేరిలు, పాఠశాలలు ౯ గంటలనుండి ఒంటిగంటవరకు విధుల నెరవేర్చుకొనవలసి యుండును.

రవీంద్ర టాగోరుగారి ఉపన్యాసము

(మా విలేఖరి)

నిన్నటి బుధవారము రవీంద్ర టాకీసు భవనమునందు ౧౫ వ డిసెంబరు సాయంకాలము కలకత్తా శాంతినికేతన సభాధ్యక్షులైన జగత్ప్రసిద్ధులగు టాగోరుగారుపన్యసించిరి. ఉపన్యాసము టికెట్లమూలకముగా జరిగినను శ్రోతలసమూహము యేడున్నరగంటనుండి టాకీసులు క్రిక్కిరిసియుండెను. ఎనిమిదణాల టికెట్లు జన సామాన్యముకొరకై నియమింపబడినను కుతూహలము వచ్చిన సామాన్యజనము టికెట్లు లభింపక మరలిపోయిరి. అర్ధరూపాయి టికెట్లు విద్యార్థులకు తప్ప తదితరులకు నివ్వబడదని నిరాశను గల్పించిరి. అందుచేత గ్యాలరీలు చాలా మటుకు ఆక్రమింపబడలేదు. శ్రీయుత టాగోరుగారి యుపన్యాస వేదికను దివాన్ బహదర్లు, రాష్ట్రపాలకులు, రాయబహదూరులు రాజ బిరుదాంకితులు తదితర ప్రముఖులలంకరించిరి. ఉపన్యాసము ౬-౪౫ గంటలకు ప్రారంభమై ౭-౩౦ గంటలకు ముగిసెను. విషయము సూచింపబడలేదు అయినను ఉపన్యాసము లు వ్రాయబడిన ప్రతులను బట్టి "విద్యాభివృద్ధి పద్ధతి" విషయమై పాశ్చాత్యులకును భారతీయులకును గల భేదమును సూచింపబడెను. ఉపన్యాసము విజ్ఞాన, తత్త్వ, సాహిత్యరసముతో నిబిడీకృతమైయుండి శ్రోతల కమితానందమును గలిగించినది. ఉపన్యాసాంతమునందు శ్రీయుతులు శాంతినికేతనముకొరకై ద్రవ్యసహాయమును (౭౫౦౦౦ రూప్యములను) కోరిరి. తక్షణమే శ్రీయుత రాజా ధనరాజగిర్జీగారు ౧౫౦౦౦ రూప్యములనొసంగిరి. ఉపయోగకరమగు సరస్వతీ సహాయము మొదట్టమొదట చేకూరిన రాజాగారి యౌదార్యము ప్రశంసనీయము. సర్వోత్తమమైన వీరి యౌదార్యము సమయోచితము. మిగత సొమ్మును సేకరించుటకు దివాన్ బహద్దరు శ్రీయుత పద్మారావు మొదల్యారుగారు యొక కమిటీ నేర్పరిచిరి. విద్యాభివృద్ధికి శాంతినికేతనమునకు కావలసినధనము లభించునని నమ్మకము.

కవీంద్రునికి సత్కారములు

గత మంగళవారము దివాన్ బహద్దూర సి. వి. పద్మారావుగారును డాక్టరు భరతన్‌గారును, లక్ష్మణప్పగారును డాక్టరు రవీంద్రనాథ టాగూరుగారికి మహబూబు కాలేజిలో సత్కారమొసంగిరి. అంతరంగిక కార్యదర్శిగారితోను, తన విద్యార్థులలో నొకరగు యం. ఫతుల్లా ఖాన్ గారితోను రవీంద్ర మహాకవిగారు రాగానే పద్మారావుగారు ద్వారము వరకుపోయి సత్కరించి లోనికి తోడ్కొనివచ్చిరి. రవీంద్రదర్శనార్థమై వేచియుండినవారందరు వెంట వెంటనే తమ గౌరవమును సూచించిరి. ఆసాయంకాలము వచ్చియుండిన అతిథులలో ముఖ్యులు మేజర్ యం జి నాయుడు. పద్మజానాయుడు, రాయబహదర్ ముత్యాల వెంకటకృష్ణయ్య, రావ్ సాహెబ్ [illegible]. వెంకటరెడ్డి మొదలగువారు వారి నందరిని పద్మారావుగారు వారినందరిని కవీంద్రునికి పరిచయము చేసిరి. [illegible] కవిగారికి పూలమాలిక వేయుటతో సత్కారము ముగిసెను

[illegible] లోపల ఉన్నప్పుడు [illegible] విద్యార్థులు [illegible] ప్రకారము అచటికి పోయిరి వారికి ఘనమైన [illegible] కాలేజి ప్రిన్సిపాలు టర్నరు దొరగారు రవీంద్రుని జీవితములో ప్రత్యేకముగ [illegible] అనుభవమే [illegible] కవిగారికి స్వాగత మిచ్చిరి. [illegible] ఉపన్యాసము తర్వాత ఒక విద్యార్థి కవిగారికి పూలమాల వేసెను. అంతట మరియొక విద్యార్థి వినతిపత్రమును చదివెను

దానికి డాక్టరుగారు సమాధానమిచ్చినప్పుడు గతాంశములు [illegible] ౧౦, ౧౧, ౩౫, [illegible]

తర్వాత కాలేజిలో [illegible] నొక విద్యార్థి [illegible] కవిగారి ఫోటో నొకదానిని తయారుచేసియున్నాడనియు దానిని [illegible] రూ ౩౦ లకు [illegible] పాట ప్రారంభించెను.

అంతట సర్ [illegible] [illegible]

అంతట ప్రిన్సిపాలుగారు [illegible] కవిగారికి [illegible] అంతము ముగిసెను. [illegible] విద్యార్థులు [illegible]

[illegible] మహబూబు [illegible] రాజా ధనరాజగిర్జీ గారు నగరములో తమ జ్ఞాన్ బాగ్‌లో కవిగారిని సత్కరించిరి. అతిథులు [illegible] దీపప్రకాశముతో [illegible] అక్కడ కవిగారికి [illegible] అనదిత మొసంగబడెను.

గత సోమవారము ఉదయము ౧౦ గంటలకు [illegible] ప్రొఫెసరు [illegible] లవద్ద పబ్లిక్ గార్డనులో రవీంద్రుని దర్శించి వారి విశ్వభారతికై ద్రవ్యము సమర్పించుటకు పోయిరి. వారందరిని సరోజినీదేవి కవిగారికి పరిచయము చేసెను. అంతట వచ్చినవారి సూచనపై రాజాబహదర్ పిళ్లేగారు కవిగారికి పూలమాల వేసిరి. తర్వాత దివాన్ బహదర్ యస్. అరావముదయ్యంగారు ఒక పళ్లెములో పూలసద్య కట్టిన రూ ౨౫౦ లు గలబిళ్ల సంచిని ఉంచి కవిగారి కర్పించిరి

[illegible] టాకీసులో రవీంద్రకవిగారు ఉపన్యాస మిచ్చిన నాడు కల్గాను రూ ౬౫౧ లు వసూలుకాగా అవి కవిగారికి అర్పింపబడినవి

గత సోమవారం మధ్యాహ్నము నవాబ్ సర్ [illegible] ఖాను [illegible] అమీన్ మంజిలులో కవిగారికి సత్కారమొసగిరి. మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్‌గారును యింకను ఉన్నతోద్యోగులును [illegible] వచ్చియుండిరి. నవాబ్ బహదర్ యార్ జంగు బహదర్ గారు టాగూరుగారిని పొగడుచు ఉపన్యసించిరి. టాగూరుగారు మహమ్మదీయులు తన [illegible] కృతజ్ఞత [illegible]

మహాత్ముని ఆంధ్రదేశ సంచారము

౨౧ రోజులలో రూ ౬౦౦౦౦ లకు మించిన వసూలు

గాంధిమహాత్ముడు డిసెంబరు ౧౭ వ తేది ఉదయము బెజవాడనుండి వచ్చినది [illegible] కొబ్బరాప్రాంతములో ౨౧ రోజులు సంచరించినారు. ఇప్పుడే వారికి వివిధ ఆంధ్ర సంస్థలును వ్యక్తులును అర్పించిన ద్రవ్యము రూ ౯౦౦౦౦ ను దాటి పోయినది. వానపోయిన ప్రతిచోటను సవర్ణులు చిరకాలమునుండి అవర్ణులయెడ చూపిన అగౌరవము నకు ప్రాయశ్చిత్తము గా హరిజనవిధిక్షేద్రవ్యమును నొసంగవలసినదనియు. సవర్ణులకు మాత్రము ప్రవేశముగల్గి అవర్ణులకు ప్రవేశము లేని దేవాలయములు కొన్ని యుండునంతవరకు తనకు మనశ్శాంతి యుండదనియు అంధ్రులకును మనశ్శాంతి యుండేరాదనియు, అస్పృశ్యతయనునది రాదని ఎంచు సవర్ణ సంస్కర్తలు పూర్వాచార పరాయణులయెడ ఓపికతో వర్తించినవారుకూడ [illegible] తమలో చేరగలరనియు బోధించుచుండిరి.

ఇండియా జపానుల సంప్రతింపులు

ఇండియా ప్రభుత్వముతోను జపాను ప్రతినిధులతోను పెక్కు రోజులనుండి సంప్రతింపులు జరుగుచున్నవి కాని వీటి ఫలితము కూడ యింకవరకు తెలియరాలేదు.

[illegible]

౩౦౦౦ ఏండ్లనాటి [illegible]

[illegible] ఒక [illegible] క్రీస్తుకు ౩౦౦౦ ఏండ్లనాటి దస్తావేజో ఇమారతిలో పురపాలక కూడ పిరామిడ్లను తవ్వకాన జెకోజో ఇజిప్టు లో నది [illegible] దాచబడిన కా లమునుండి ఒక మానవుని వెంట్రుకలతో కూడ దొరికినవి

రేడియో అలలలో రొట్టె కాల్చుట

న్యూయార్కునందు బ్రూక్లిను లోనొక రొట్టెలవాడు రేడియో అలల నుపయోగించి రొట్టెను పెన కాలనీయని అయి లేకకుండునట్లు తయారు చేయుచున్నాడట

ప్రపంచములో కంతటికి చాలా ముసలి ఈగ

దాక్షిణ సముద్రతీరమున పాపనికెవ్ అను ప్రాంతమున మణియొకటి దొరికినది అది ప్రపంచమున కంతటికిని చాలా ముసలిదనికనుగొనబడినది. దానివయస్సు ౫౦౦౦౦౦౦ ఏండ్లుం డవచ్చునను చున్నారు.

నీటిలో తేలలేని చేప

వర్జీనియాలో జేమ్సునదిలో నటిలో తేలలేని చేపయొక టి గలదట దీనికి గాలి తిత్తి లేనందున ఇది ఈదనప్పుడు నీ ట్లలోపడే అడుగునకు పోవును

గిరగిర రంగుల సాళ్లు తిరిగే ఎలుకజాతి

జపానులో ఒక జాతిఎలుక తనతోకమీద రంగు సాళ్లు విచిత్రముగ గిరగిర తిరుగునట. వాటిలోపలి చెవులో ఏ దో లోపమున్నదట అందువలన అవి నిలకడలేక అట్లు చేయునని ప్రొఫెసర్ యల్ ఆర్. డ్రిగారు కారణము చెప్పు చున్నారు.

సిలోను తేయాకు వ్యాప్తికై సినిమా ప్రచారము

సిలోను తేయాకును ప్రపంచమంతటను మెప్పింపజేసి దానివ్యాప్తిని సాధించుటకై క్రొత్త క్రొత్త రకపు ప్రచారము లన్నియు విపరీతములకు డబ్బుఖర్చుతో చేయబడుచున్నవి కల కత్తాలోను, కొలంబోలోను చాకప్పులు అపరిమితముగా లె క్కలేకుండ జనులకు పంచిపెట్టబడెను. ప్రచార సంఘము నియమించిన హస్టేదొరగారు ప్రపంచమంతయు తిరిగి సిలో ను తేయాకు సువాసన అత్యధికముగా ప్రశంసించినారు విదేశములలో ప్రచారమునకై రూ ౮౮౫౦౦౦౦ లు ఖర్చుచేయబ డినవి ఇంకను రూ ౯౫౬౬౮౦ లు ఖర్చుచేయబడి నున్నవి ఇదంతాయుండగా యిప్పుడు ఫిలిములు తీయించి పాఠశాలల లోను ప్రపంచమందంతటను సినిమాలలోను ప్రదర్శింపను న్నారు. అందుకుగాను లండనునుండి బి కెట్ దొరగారి పి లిపించుచున్నారట వారిచేత ౧౫౦౮ ఒ లేవరకు ఉండదు మొత్తముపై ౬ ఫిలిములు తయారుచేయబడును

చుట్టలు త్రాగి పాడెకుక్క

ట్వైకన్ నగరములో ఒకస్త్రీకి చుట్టలు త్రాగునట్టియు, అడుగట్టియు పాడునట్టియు కుక్కయొకటి గలదు అది నీట్ల పేకలోనుండి తీసులను తీయగలదట

అడుగుల విహారాలవాడు

జేకబ్యాయ్ ఆహీకో అను నొకడు ౧ అడుగుల పొడ వుగల స్టిల్టుల సహాయమున చికాగోనుండి తిరిగివచ్చుచు సముద్ర ములో మునిగి చచ్చెను

పోలీసులఅత్యాశ్రమ ఒకచిత్రము

[illegible] పోలీసులు రాజద్రోహమును పురి గొల్పునట్టి కాగితములను చిక్కించుకొనుటకై ఒక ఇంటిలో సోదాచేయుచుండగా అప్పుడు ఆయింటిలో [illegible] [illegible] త్వరత్వరగా గొనిపోయిదాక [illegible] పోలీసుపాలు కాకుండ కష్టపడి అ కాగితములను చిక్కించుకొనిరి మూటలో అదితెరచి [illegible] [illegible] పోలీసు [illegible]

అమెరికాలో ౩ నోళ్లు ౩ చెవుల బాలుడు పుట్టుట

కోర్డోను పురం ౧౧ డిసంబరు — పశువుల ఆసుపత్రిలో ఒక ఆవుకు ఒక బాలుడు జన్మించెను ఆబాలునికి రెండు నోళ్లును మూడు చెవులును అదిగాక ఉండవలసినదానికంటె కొంచెము పెద్దదిగా ఉండు ఆకారమును ఉండెను. కొన్ని గంటల తరువాత బాలుడు మర ణించెను. ఆవు క్షేమముగానే యున్నది ఈవార్త కోర్డోనుపు రంనుండి డిసంబరు ౧౧ వాడు తెలియుచున్నది.

సూర్యరశ్మితో నడుపబడు యంత్రములు

రష్యాలో సూర్యరశ్మితో నడుపబడుయంత్రములు చా లా అధికమగుచున్నవి. ఈమధ్య అక్కడి సామర్కండులో ఒ క యంత్రముతో సూర్యరశ్మిని ప్రోగుచేసి దానితో ౧౫౦ [సెంటిగ్రేడు థర్మామీటరు] డిగ్రీలవరకు వేడిచేయబడిన మొ కపాత్రలో గంజి ౧౫ నిమిషములలో తయారయ్యెనట ఎండ ఎక్కువగానిలేక లభించునట్టిదగను ఎండ ఉపయోగించి పనిచేయించుటకు యంత్రముఖర్చువప్పు మరియెదిగాని అనవ సరము కాబట్టి ఇటువంటి యంత్రములను ఎక్కువగా ఉప యోగమునకు తెచ్చుటవలన వంటఖర్చు చాలా తక్కువయగు నని తలంపబడుచున్నది.

మనకు తెలియదు, కాని ౩౦ టన్నుల బరువు మోయుచున్నాము

ఎవండిగాని నీవు ౩౦ టన్నుల బరువుగల ఒకయంత్రము నను కో— మోయగలవాయని అడిగినయెడల "నాచేతకాదు" జవాబిచ్చును. అయితే నిజముగా బహిరంగస్థలమందు మన లో ప్రతియొకరును అంత బరువును మోయుచునే యున్నా రు సాధారణముగా మనుష్యుని శరీరముమీద ఎన్నిచదరపు అంగుళములుండునో అసంఖ్యను ఒక్కొక్కచదరపు అంగు ళముపై గాలియొక్క ఒత్తిడి ఎంతఉండునో అసంఖ్యతో గుణించినయెడల మొత్తముమీద ౩౦ టన్నులు ఫలమువచ్చును. ఈ ౩౦ టన్నుల ఒత్తిడి సాధారణముగా ప్రతిమనుష్యుని శరీర ముపైనను తగులుచునే యున్నది

ఆవిరి యింజనుగల విమానము

ఆవిరితో నడుపబడు యింజనులుగల విమానములు ఎగు గలవా? అను విషయమున సాధారణముగా మనము యింతవ రకు అట్టిదానిని చూడనందున ఎగురలేవనియే చెప్పుదుము ఆ టి యింజనులో నొక కష్టమేమనగా గాలివే నిప్పుమండుట యు దానివల్ల కలుగు ప్రమాదములును సంభవించును అయి తే అమెరికాలో ఈమధ్య ఒకపోటీ జరిగియుండెను ఈఅమె రికా నేషనల్ చాంపియన్ షిప్ మాడల్ ఏరోప్లేన్ కాం పిటిషన్ (పోటీ) లో ఫిలడెల్ఫియా నుండివచ్చిన ఒక నై [illegible] ఆవిరియింజనుగల విమానమును ఎక్కి ఆకాశమున గాలిలో ౨౨ నిమిషములసేపు ఉండెను గాలివల్ల నిప్పుమా డకుండ ఆవిరి యింజనులో ప్రత్యేకముగా మందు ఏర్పాటు చేయబడినదట

తొడలో గర్భపిండము

పాట్నాలో ముసలమ్మ ౩౧ ఏండ్ల స్త్రీని జనరల్ ఆసు పత్రిలో పరీక్షించగా ఆమె తొడలో పెద్దకంతి వున్నట్లు కనబడెనట డాక్టరు పట్నాయకుగారు ఆపరేషను చేయగా గర్భపిండముయొక్క ఒ ట్టెడిచే ఏర్పడినదని అనుమానించిరి. ఈవిషయమును పైయధి కారులకు తెలుపగా ప్రసవశాఖలో ఉన్న తాధికారియగు డా క్టరు అఖిల్ బర్కాయాగారుగూడ ఆనిర్ణయించిరి యక్స్ రే పరీక్షచేయగా ఏసందేహము లేక పట్నాయకుగారి అనుమా నమే నిశ్చితమయ్యెను. పిండములో జీవములేదని నిపుణులు చెప్పుచున్నారు

కరీంభాయ్ మిల్లుల స్థితిగతులు

డిసంబరు ౧౭ వాడు బొంబాయిలో ఇబ్రహీంభాయ్ మిల్లుల వాటాదార్లసభ జరిగెను. అధ్యక్షతవహించిన యఫ్ ఇ. దిన్షాగారు మిల్లులు అధికముగా అప్పులపాలై యు న్నందున ఎవరుగాను వాటిని నిర్వహించుటకై డబ్బు సమకూ ర్చజాలరు కాబట్టి మిల్లులను లిక్విడేటు చేయించుట మంచిద నిరి అయితే కొందరు వాటాదార్లు ఎవరో యిద్దరు మిల్లుల నిర్వహణకు పూనుకొనగలరనియు కమిటీవారిని అడిగినట్లును, అయితే కొన్ని యిబ్బందులవలన కమిటీవారు ఏర్పాటుచేయలేక పోయినట్లును అయితే కమిటీ మరికొంత కాలము యత్నించినచో ఎవరితోనో ఒకరితో ఒడంబడిక సా ధ్యము కావచ్చుననియు సూచించిరి. దిన్షాగారు సూచిన తీర్మా నము స్వీకరించిరి

ఇండూరు మాల్వా మిల్లుల నిర్వహణకై మేనేజింగు ఏజంట్లు నేర్పరచుటకుగాను చేయబడు ప్రయత్నములకు ఫలి తమింకను కనబడలేదు. ఫజల్ భాయ్ మిల్లులను నిర్వహించుటకు రెండుమూడు కోట్లనుండి మేనేజింగు ఏజన్సీకై దరఖా స్తులు వచ్చినవి.

డిసంబరు ౧౧ వాడు మధ్యాహ్నము షేర్ బ్రోకర్ల అసోసియేషను సభ జరిగెను ఆసభలో చేయబడిన అనేక తీ ర్మానములలో ఈక్రిందివాటాలను, లేక వాటిలో డైరెక్టర్ల సంఘమువారికి యిష్టమైనంత భాగములను అమ్మివేయుటకు డైరెక్టర్ల బోర్డువారికి అధికారమునిచ్చు తీర్మానము ముఖ్యమై నది. ఈక్రిందివి వాటాలు —

ఫజల్	౬౫౮
పెర్ల్	౩౧౯
క్రిసెంట్	౭౦౫
పర్భాని	౩౫౦
ఇండియన్ బ్లీచింగ	౩౦౦
ఇండూరుమాల్వా	౩౩

సంస్థాన వార్తలు

వైస్రాయిగారి దౌరా

తిరువాన్కూరు సంస్థానములో విశేషములు

తిరువాన్కూరు మహారాజాగారి చెల్లెలగు కార్తిక తిరునాళమ్మకు ౧౯౩౪ జనవరి మాసాంతమున (అనగా ఇంకొక నెలకు) వివాహము జరుగనున్నది. ఈ సందర్భమున కానుకగా వైస్రాయిగారి సతీమణియగు లేడీవిలింగ్డను ఒక బంగార పు కంఠహారమును ఆమెకు ఒసంగెను.

పుదుకోటలో జైళ్లలో నున్నవారిని విడిపించుట

ఏ వైస్రాయిగాని పుదుక్కోట సంస్థానమునకు ఇదివరకెన్నడును వచ్చి యుండలేదు. అందువల్ల ఈసారి డిసెంబరు ౧౩ వ తేదినాడు వైస్రాయి విలింగ్డనుగారు వచ్చుటకు ముందుగా వారి ఆగమనము పుదుక్కోట గజెట్టులో ప్రకటింపబడెను.

౧౯౩౧ జూలై నెలలో పుదుక్కోటలోని ప్రజలు తిరుగుబాటుచేసి కన్నంగూడి అండాకుళం గ్రామములలో కొన్ని మహమ్మదీయ సాహుకార్ల యిండ్లలో జొరబడి ప్రామిసరి నోట్లను తదితర వస్తువులను అపహరించి లూటీచేసిరి. ఆ సందర్భములో నేరస్థులైనవారిని సంస్థాన ప్రభుత్వమువారు శిక్షించియుండిరి. ఇట్లు గొప్ప శిక్షల ననుభవించుచున్న అల్లరి నాయకులును తక్కువ శిక్షల ననుభవించుచున్న మిగిలిన ౩౬ మందియు ఇప్పుడు వైస్రాయిగారి ఆగమన సందర్భమున జైళ్లనుండి విడుదల చేయబడిరి. తాత్కాలికోద్రేకముచే వీరు అల్లరులు చేసినవారగుటచేతను ప్రభుత్వమువారియెడల ఇందువలన ప్రజలకు సద్భావము కలుగగలదను ఆశచేతను యిట్టి దాక్షిణ్యము చూపబడినది. కొంతకాలమువరకు ఈ విడుదల చెందినవారు మంచి నడివడికగల్గి వర్తించిన యెడల శిక్షలనన్నిటిని రద్దుచేయుటకు కూడ ప్రభుత్వమువారు తీర్మానించినారు.

కాశ్మీరములో ప్లేగు

కాశ్మీర సంస్థానములో ప్లేగు చాలా ఎక్కువగా నున్నట్లు తెలియుచున్నది. జమ్ము నగరములో ముగ్గురు కూలివాండ్రను ప్లేగుతగులుటచే మరణించిరి. ప్లేగుతగిలినవారిని కాశ్మీరములోనికి రాకుండ నివారించుటకై రాంబాణమువద్ద ప్రయాణీకులనుదింపి పరీక్షచేయుచున్నారు. జెయినువాలరోడ్డువద్దకూడ ఇట్టి ఏర్పాటు చేయబడెను. ౧౦ రోజులు ప్రయాణీకులు ఆపబడి పరీక్షింపబడి తగియున్నచో అనుమతి పత్రమొసగబడును. లేనిచో వారు కాశ్మీరములోనికి పోనియ్యబడరు. ఈ ఏర్పాట్లు డిసెంబరు ౧౬ వ తేదినుండి అమలుపరుపబడును.

కొచ్చిను దివానుగారి వాకిట సత్యాగ్రహము

పన్నులు తగ్గింపుడని రైతుల కోరిక

దేశమందంతటను ఆర్థికదుస్థితి ఆరంభమైనప్పటినుండియు కొచ్చిను సంస్థానములో కొంతకాలమునుండి రైతులు ఆర్థికదుస్థితివలన తమకుగల్గిన కష్టములను తగ్గింపవలసినదని ప్రభుత్వాధికారులను కోరుచు ఆందోళన జరుపుచుండిరి. దీనివలన ఫలములేకపోగా కౌలుదారుల బాధా నివారణ సభను గూడ కూడిరి.

వెంటనే సంస్థానాధికారులు వారు సభచేయ గూడదనియు ఉపన్యాసములు నియ్యగూడదనియు నిషేధించిరి. అయినను ఈఆజ్ఞను వినకుండా మహమ్మద్ ఇబ్రాహిము క్రాంగనూరులో ఒకసభ జరిపెను. అందువల్ల ఇబ్రాహిమున్ను, అతనితోటి మరికొందరున్ను అరెస్టు చేయబడిరి.

ఆఖరుకు కొచ్చిను సంస్థానమునకు వైస్రాయిగారు వచ్చునపుడు దివానుగారి వాకిటచెంత సత్యాగ్రహము చేయవలసినదని రైతులు తీర్మానించుకొనిరి. ఆతీర్మానానుసారము బయలుదేరిన మొదటి వాలంటీరు జట్టు అరెస్టు చేయబడెను. మరల ఇంకొక జట్టు బయలుదేరి పోవుచుండగా డిసెంబరు ౧౭ నాడు అరెస్టు చేయబడెను.

మదరాసులో బ్రహ్మాండమైన తుఫాను

రైలుబండ్లు తల్లక్రిందగుట

డిసెంబరు ౧౩ రాత్రినుంచి, గాలియు మసురును, ప్రారంభమైనది. ౧౪ తేది రాత్రింబగళ్లు గాలి మిక్కిలి హెచ్చుగా వీచెను. ౧౫ తేది రాత్రింబగళ్లు మిక్కిలి గొప్పవర్షము కురిసెను. ఈవర్షము తూర్పుసముద్ర తీరమందంతటను కురిసియుండును. కోటిపట్టి దక్షిణ, తూర్పుసముద్రములలో గొప్ప తుఫాను ఉత్పన్నమయ్యెను. రేవులోని స్టీమర్లన్నియు, కెరటములధాటికి తీరమును డీకొని ఎక్కడ ప్రమాదములగునో యను భీతిచేత, సముద్రములోనికి పంపివేయబడినవి. ౧౫ డిసెంబరు ఉదయము, ఆపొ, ప్రయాణీకులను, మద్రాసునుండి రంగూనుకు తీసికొనిపోవలసియున్న స్టీమరు వెళ్లుటకు వీలుకాకపోయెను. సముద్రమునీరు మద్రాసు వీధులలోనికి మోకాళ్లలోతుకు వచ్చియుండెను గాని నష్టముమాత్రము కలుగలేదు. మద్రాసుగలరు, కడలూరు, ట్రిచినాపల్లి మొదలగు ప్రదేశములకుగూడ పట్టినదని తెలియుచున్నది. మద్రాసు, కడలూరులలో ౪ అంగుళముల వర్షము కురిసినదని తెలియుచున్నది. మైసూరు ప్రదేశాలలో గంటకు ౭౦ ౩౦ మైళ్ల ప్రకారము వీచినది. కొన్నిచోట్ల దక్షిణ హిందూస్థానపు రైలుమార్గములమీద రైలుబండ్లుకూడ తుఫానుగాలిచే తల్లక్రిందులైనవి. కాని రైలుప్రమాదములవలన జనులకేమియు నష్టము కలుగలేదు. మద్రాసులో చిన్నచిన్న యిండ్లును గుడిసెలును కొన్నివేలు నష్టమయ్యెను. పుదుచేరిలో సముద్రము పొంగివచ్చినందున జనులకు యిండ్లకుగూడ అధికనష్టము కలిగెనని తెలియుచున్నది.

ఇండియా జపానుల సంప్రతింపులు

ఇండియా ప్రతినిధులకును జపాను ప్రతినిధులకును చాల రోజులనుండి సంప్రతింపులు జరుగుచున్నవిగాని ఏతీర్మానమును గూడ యింతవరకు కుదురలేదు.

వివిధవార్తలు

యువరాజు చేతిమగ్గముతో పనిచేయుట

జార్జి చక్రవర్తిగారి కుమారుడగు ప్రిన్సు ఆఫ్ వేల్సు యువరాజుగారు పూర్వపు సంచారములందువలెనే యిప్పుడును నిరుద్యోగులకై స్థాపింపబడియున్న క్లబ్బులతోను తదితర ఆలయములలోను చేయబడుపనియందు ఎక్కువ ఉత్సాహమును జూపుచున్నారు. షెఫీల్డుకు ఆర్థికదుస్థితి మిక్కుటమైనపుడు తాకిన దెబ్బ చాలాగొప్పది. అక్కడ ౧౯౩౧ లో ౩౬,౦౦౦ నిరుద్యోగులుండిరి. ఇప్పుడు ఆసంఖ్య ౧౪౦౦౦ లకు తగ్గినది. మోర్లీలో ఒకవృత్తి కేంద్రములో యువరాజు చేతిమగ్గముతో పనిచేసెను. ఆమగ్గముపై నేయబడిన రుమాలలో నొకటి యువరాజుగారికి సత్కారముగా నీయబడెను. యువరాజుగారు ఎక్కడ చేతిపనులు వృత్తివిద్య నేర్పు సంస్థలు చూచుటకు పోయినను అక్కడక్కడ అంతయు జనులు గుంపులు చేరి తమ సంతోషమును దెల్పుచుండిరి.

గాంధిగారిని మదరాసుప్రభుత్వము బహిష్కరించుట

గాంధిమహాత్ముడు హరిజనోద్ధరణ నిమిత్తమై యావద్భారత దేశములోను సంచారముచేసి హరిజననిధి నొకదానిని స్థాపింపగోరి మధ్యరాష్ట్ర సంచారము ముగించి ప్రస్తుతము ఆంధ్ర రాష్ట్రములో సంచరించుచున్న సంగతి అందరికి తెలిసియుండును. వారు ఆంధ్రజిల్లాల సంచారము ముగించినపిమ్మట అరవజిల్లాలలో సంచారము చేయుటకై మదరాసుకు పోగలరు. ఇది తెలిసి మదరాసు ప్రభుత్వమువారు ముందుగానే తమ నౌకర్లకు ఉద్యోగస్థుల కందరికిని గాంధిమహాత్ముని కార్యక్రమమునందు మీరెవరుగాని పాల్గొనగూడదు అని ఒక హుకుమును జారీచేసినారు. గాంధిమహాత్ముని సంచారమునకు ఆటంకములు కల్పింపగూడదని గూడ ఆఉత్తరువులో గలదు. ప్రభుత్వోద్యోగస్థులందరు తటస్థులుగ నుండవలెనట; కారణమేమనగా గాంధిగారు జైలువెలుపల నున్నంతకాలము శాసనోల్లంఘనము చేయుగోరువారికి చేయవచ్చుననే సలహా యిచ్చుచున్నందువలన వారు ప్రభుత్వ విరోధులట.

ఎకరాభూమి వేలం రూ ౧.

దక్షిణ హిందూస్థానములో మన్నారుగుడిలో మిరాజ్‌దారుల కష్టము మేలులేకున్నది. ఒక పల్లెలో ఒక భూస్వామి రూ ౧౪ ల భూమిశిస్తు కట్టవలసియుండగా కట్టలేకపోయెను. అందుకుగాను అధికారులు సుమారు ౩౦౦ ల విలువచేయు భూమి నొకదానిని వేలముచేసిరి. ఎవరున్నాని పాటపాడుటకు ముందుకు రానందున అధికారులలోనే యొకడు భూమిని రూ. ౧ కు కొనెనట.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

[illegible] రూ ౩,౩౬,౦౦,౦౦౦
[illegible] ౧,౬౮,౦౦,౦౦౦
[illegible] ౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు ఖాతాలతో డబ్బు దాచిపెట్టువారి ఉపయోగార్థమై మేము ౧౦ లేక ౧౫ సం॥ ల అంతరములు మొత్తపు ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా ఖాతాదారుల యొక్క అనుకూలముకొరకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము. అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు దిసెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా కు వ్రాయుడు.

రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదు (దక్కన్). జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్).

టెలిగ్రాముల— (Singhvee) టెలిఫోను ౨౦౭౫

G. Raghunathmull Banker

జి. రఘునాథమల్, బ్యాంకర్

హైదరాబాదు— దక్కన్

మిసర్సు థామస్ కుక్ అండ్ సన్సు బ్యాంకర్సు, లిమిటెడ్,

వారికి

హైదరాబాదులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుడు

అన్ని విధములైన వడ్డీవ్యాపారమును మారకపు వ్యాపారమును చేయుదుము.

స్వతంత్రము పొందుటకు

INDEPENDENCE

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు

స్వతంత్ర పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు.

1. జీతము లేక మంచిదిమియు	4 శాశ్వతోద్యోగము
2 పరంపర వేతనము	5. అందరికి ఉపయోగపడు పద్ధతులు
3 ప్రాణికోటు ఫండు లాభములు	6 మీ జయమునకు కోరలసిన వసతులు

మా విజయము స్థిరము

వలననగా:— మా పట్టాలు రద్దుకానేరవు.
అనేకతి లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మిక ప్రమాదములవలనిలాభములుగలవు.
మా నిశ్చలత్వము నిరూపించేదాము.
పాలసీలు పాలీనానెముల్లో నివ్వబడును.

వివరములకు;

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ. & జీ.అష్యూరెన్సుకంపెనీ లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి: హనుమకొండ.

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలో కెల్ల శ్రేష్ఠము.

ఈమాత్రలు

అజీర్ణరోగములను పోగొట్టును.
నరములకు శక్తినిచ్చును
జ్ఞాపకశక్తిని మరుకువనను నిచ్చును.
రక్తమును శుద్ధిచేసి వృద్ధిచేయును
బలమును వృద్ధిచేయును.
ప్రాణమునకు యౌవనోత్తేజము నిచ్చును.
ఇంకను అనేక లాభములు గలవి.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీకు తగులకుండ పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసి,

26 బ్రాడ్వే మద్రాసు.

విత్తనములు

వర్ష, చలికాలముల కొఱకు పనుమైన మైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
(మాజీహార్టికల్చరల్ సర్వేఆఫీసర్ సర్కారాలీ)
ది పాయినీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౨౭, రెసిడెన్సీరోడ్డు, హైదరాబాద్.

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములను, స్టార్ ఆఫ్ ఇండియా పెన్సళ్లను, ప్రింటింగుఇంకులుమావద్దయెల్లప్పుడు స్టాకులో నుండును వ్యాపారస్తులకు మాపుస్తకములపై వారిపేరులచ్చొత్తించి యిచ్చెదము పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డరను జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోజరుపవలెను

ది డక్కన్ కమర్షియల్ ఆండుకో
(మదారాసు పెన్సళ్లకు ఏజంట్లు)
గౌలిగూడ, హైదరాబాదు

హాలీ కల్దారు మారకముజంత్రి

హాలీలకు కల్దారులు కల్దారులకు హాలీలు మారకము ౧ అణానుండి ౨౦౦ రూపాయిల వరకు లెక్కలువేసి ప్రకటించబడినది. వ్యాపారస్తులకు చాల అవసరమైనది.

వెల ౨ అణాలుమాత్రము
గోలకొండ పత్రికాల్లయము హైదరాబాద్.

REG. No. N. 45

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.